జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శుక్రవారం | 16-5-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 340 పేజీలు: 4 వెల : రూ.7

# యాత్రలో.. విషాదం



* టూరిస్టు బస్‌లో దైవ దర్శనానికి వెళ్తున్న యాత్రికులు * ఫుడ్‌పాయిజన్ వల్ల ఓ యాత్రికురాలు మృతి, 30మందికి అస్వస్థత * ఇచ్చాపురం ఆసుపత్రిలో చిత్తూరు జిల్లావాసులకు చికిత్స * ఫుడ్ పాయిజిన్, తీవ్ర ఎండలు కారణమంటున్న వైద్యసిబ్బంది *ఆందోళనలో కుటుంబీకులు

**ఇచ్ఛాపురం, మే 15(వార్త):** వారంతా చిత్తూరు జిల్లా, పెద్ద పంజాని మండలం, గోను మాకులపల్లి గ్రామం, చుట్టుపక్కల మరో రెండు గ్రామాలకు చెందిన వారు. దైవ దర్శనాలు కోసం తీర్ధయాత్రలకు బయలు దేరారు. తీవ్ర ఎండలు వేరు వేరు చోట్ల తాగేనీరు మారడంతో పాటు తినే ఆహారం కలుషితం కావడంతో ఒక వృద్ధురాలు మృత్యువాత పట్టింది. టూరిస్టు బస్‌లో ఉన్న మరో 30 మంది ప్రయాణికులు అస్వస్థతకు గురయ్యారు. ఒడిశా సరిహద్దు దాటి ఆంధ్రాలోకి అడుగుపెట్టిన వెంటనే అంబులెన్స్‌కి సమాచారం ఇచ్చి ఇచ్ఛాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. ఆడ మగ కలిపి మొత్తం 46 మంది తీర్థయాత్ర నిమిత్తం ఈ నెల 8 న ఒక ప్రైవేటు బస్సు బుకింగ్ చేసుకుని వారి గ్రామాల నుంచి బయలుదేరారు. సుమారు వారం రోజులు కాశి, అయోధ్య ఇతర పుణ్యక్షేత్రాలు దర్శనం చేసుకున్నారు. అక్కడక్కడే వారే స్వయంగా వంటలు వండుకొని తిని, బుధవారం తిరుగు ప్రయాణం అయ్యారు. కటక్



దగ్గరలో బుధవారం రాత్రి వండుకుని తిన్నారు. ఆ రాత్రి బస్సులో ఇచ్ఛాపురం సమీపానికి వస్తుండగా కొంతమందికి వాంతులు, విరోచనాలు అయ్యాయి. దీంతో వారు ఇచ్ఛాపురం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు. వారిలో పిచ్చుగల్లు ముని లక్ష్మమ్మ (69) అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. డాక్టర్ దేవేందర్ రెడ్డి చికిత్స మిగతావారికి అందించారు. మృతురాలి చెల్లెలు తోటి గంగులమ్మ ఇచ్చిన ఫిర్యాదుపై హెడ్ కానిస్టేబుల్ బి.జగదీశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తీవ్రమయిన ఎండలు, ఫుడ్‌పాయిజన్ వల్ల వారు అనారోగ్యానికి గురైవుంటారని వైద్యసిబ్బంది చెబుతున్నారు. యాత్రికుల కుటుంబీకులకు ఈ సమాచారాన్ని పోలీసులు అందించారు.



# మౌనం.. అనుమానాస్పదం



| Sl.No. | Description of ... | Reply of the DD&GO |
|---|---|---|
| 1. | Copy of the approved Mining Plan ... Granite including layout maps and boundary details | Copy Enclosed |
| 2 | Copy of the Environmental Clearance (EC) issued for the said mining lease, including dates (18-12-2019 and 01-11-2023) | Copy Enclosed |
| 3 | Details of Mining lease area, lease period (start and expiry date) and current validity status. | Copy Enclosed |
| 4 | Monthly or annual production and dispatch reports submitted by the lessee from January 2023 till date. | -No- |
| 5 | Whether the lessee has exceeded the permitted mining capacity (9452m³/year of Colour Granite) if yes provide details of any action or penalty in posed. | -No- |
| 6 | Copied of any inspection reports conducted by Mines & Geology Department officials after the commencement of Mining operations. | -No- |
| 7 | Whether blasting operations are permitted at this site. If not provide copy of undertaking or declaration from the lessee. | -No- |
| 8 | Copies of show cause Notices/ Violation Letters/ Penalties / Legal actions taken against the lessee from 2023 to till date, if any. | - |
| 9 | Whether the lessee is complying with dumping waste disposal, and overburden management as per the approved mining plan. | [illegible] |

* తులిప్ గ్రానైట్ సంస్థ నిర్వహణపై సమాధానాల్లో దాపరికం
* అసంపూర్ణ వివరాలు అందించిన జిల్లా గనుల శాఖాధికారులు
* ఒక్కసారి కూడా తనిఖీ చేయని వైనం
* ఆర్టిఐ దరఖాస్తు ద్వారా బహిర్గతం

**శ్రీకాకుళం క్రైం, మే 15 (వార్త):** శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో తండాంవలసకు వెళ్లే రహదారిలో గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న తులిప్ గ్రానైట్ సంస్థకు సంబంధించిన వ్యవహారాల్లో గనుల శాఖ సమాధానాలు మరింత అనుమానాలకు తావిస్తున్నాయి. సమాచార హక్కు చట్టం ద్వారా ఒక పౌరుడు అడిగిన ప్రశ్నలకు జిల్లా గనులు మరియు భౌగోళిక శాఖ అధికారి సి. మోహన్ రావు తరఫున వచ్చిన ప్రతిస్పందనలు అసంపూర్ణంగా ఉండటమే కాకుండా, అనేక కీలక అంశాలపై మౌనం వహించడం గమనార్హం.

## సమాధానాల్లో స్పష్టత కరువు

తులిప్ గ్రానైట్‌కు మంజూరైన మైనింగ్ ప్లాన్, పర్యావరణ అనుమతులు, లీజు వివరాలు, ఉత్పత్తి గణాంకాల కాపీలను అందించినప్పటికీ, మిగిలిన ముఖ్యమైన ఐదు ప్రశ్నలకు కేవలం 'లేదు' అని సమాధానం ఇవ్వడం అనేక సందేహాలకు దారితీస్తోంది. పండగ వలస రోడ్లో ఎడమవైపునున్న ఈ గ్రానైట్ పరిశ్రమ ఒక కేజీఎఫ్ ను తలపిస్తుంది. దీనికి సంబంధించి సరైన మైనింగ్ ప్లానింగ్, వ్యర్థ్యాల నిర్వహణ, గ్రీన్ బెల్ట్ ఏర్పాటు వంటి అంశాలు పూర్తిగా విస్మరించి అడ్డగోలు తవ్వకాలు జరుగుతున్నాయి. దీనిపై ఆర్ టి ఐ ద్వారా అడిగిన ప్రశ్నలకు సంబంధిత శాఖ సరైన సమాధానం ఇవ్వకుండా దాటవేసింది.

## తనిఖీలపై ప్రశ్నలు..

ముఖ్యంగా, సంస్థ అనుమతించిన దానికంటే ఎక్కువ గ్రానైట్ తవ్విందా అనే ప్రశ్నకు 'లేదు' అని సమాధానం ఇచ్చారు. అయితే, ఈ సమాధానానికి ఆధారమైన తనిఖీ వివరాలు లేదా ఉల్లంఘనలపై తీసుకున్న చర్యల గురించి మాత్రం స్పష్టత ఇవ్వలేదు. గనుల శాఖ అధికారులు మైనింగ్ ప్రారంభమైన తర్వాత తనిఖీలు నిర్వహించిన నివేదికలు ఉన్నాయా అనే ప్రశ్నకు 'లేవు' అని చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తోంది. తనిఖీలు జరిగాయా లేదా అనే విషయాన్ని కూడా అధికారులు స్పష్టంగా వెల్లడించకపోవడం మరింత అనుమానాలకు తావిస్తోంది.

## అనుమతులు. ఉల్లంఘనలు..

బ్లాస్టింగ్ కార్యకలాపాలకు అనుమతులు ఉన్నాయా అనే ప్రశ్నకు సంబంధించి ఎలాంటి డిక్లరేషన్ లేదా అంగీకార పత్రాలు లేవని పేర్కొన్నారు. అలాగే, ఉల్లంఘనలపై జారీ చేసిన షోకాజ్ నోటీసులు, విధించిన జరిమానాలు, తీసుకున్న చట్టపరమైన చర్యల వివరాలకు కూడా 'లేదు' అనే సమాధానం ఇచ్చారు.

## వ్యర్థాల నిర్వహణలో దాటవేత :

వ్యర్థాల నిర్వహణ ఓవర్‌బర్డెన్ డంపింగ్ విషయంలో ఆమోదిత మైనింగ్ ప్లాన్ ప్రకారం చర్యలు తీసుకుంటున్నారా అనే ప్రశ్నకు కూడా ఎటువంటి వివరణ ఇవ్వకుండా కేవలం 'లేదు' అని సమాధానం ఇవ్వడం గమనార్హం.

## నిష్క్రియంగా గనుల శాఖ?

ఈ సమాధానాల తీరు చూస్తుంటే, గనుల శాఖ సరైన తనిఖీలు నిర్వహించడం లేదనే అనుమానం కలుగుతోంది. ఒకవేళ తనిఖీలు నిర్వహించినా, వాటికి సంబంధించిన నివేదికలు లేకపోవడం వారి అధికార విధులను ప్రశ్నిస్తోంది. ప్రాథమికంగా అనుమతుల ప్రకారం మైనింగ్ జరుగుతోందా అనే ప్రశ్నకు కూడా సరైన సమాధానాలు ఇవ్వకుండా దాటవేయడం సమాచారాన్ని దాచే ప్రయత్నంగా కనిపిస్తోంది. తదుపరి చర్యలు అవసరం. ఈ విషయంపై మరింత లోతుగా దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉంది.

## గనుల శాఖ నిజంగా తనిఖీలు జరిపిందా?

తులిప్ గ్రానైట్ ఉల్లంఘనలకు పాల్పడితే, శాఖ తీసుకున్న చర్యలు ఏమిటి? అనే విషయాలపై సమగ్ర విచారణ జరగాలి. సమాచార హక్కు చట్టం ద్వారా వెల్లడైన ఈ సమాచారం కేవలం దరఖాస్తుదారుడికి ఏదో ఒక సమాధానం ఇచ్చినట్లు మాత్రమే ఉంది తప్ప, అసలైన వాస్తవాలను దాచే ప్రయత్నం చేస్తున్నట్లు కనబడుతోంది.

## నేడు విభిన్న ప్రతిభావంతుల ప్రత్యేక గ్రీవెన్స్



**శ్రీకాకుళం, మే 15(వార్త):** ప్రతి నెల మూడవ శుక్రవారం నిర్వహిస్తున్న విభిన్న ప్రతిభావంతుల ప్రత్యేక గ్రీవెన్స్ స్వాభిమాన్ వినతుల స్వీకరణ కార్యక్రమం ఈ నెల 16న ఉదయం 10 గంటల నుంచి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నామని విభిన్న ప్రతిభావంతుల సహాయ సంచాలకులు కె.కవిత పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలో ఉన్న విభిన్న ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# సింధూర జలసిరి వారధికి కృతజ్ఞతలు

**-కలెక్టర్‌ను కలసి ధన్యవాదాలు తెలిపిన**

**పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**



**పలాస, మే 15(వార్త):** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీకి ఉద్దాన రక్షిత పథకం నుంచి తాగునీరు అందించేందుకు ఎదురైన అవరోధాలను అధిగమించేందుకు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఓ వారధిలా పనిచేశారని ఆయనకు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆయన కార్యాలయంలో ఎమ్మెల్యే శిరీష గురువారం మర్యాదపూర్వకంగా కలెక్టర్ ను కలిసి పుష్పగుచ్చాలను అందజేశారు. గొంతు ఎండిపోతున్న పలాస కాశీబుగ్గ జంట పట్టణాల ప్రజలకు అతి తక్కువ సమయంలో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాగునీటినందించి వేసవి ఎద్దడి నుంచి కాపాడేందుకు కలెక్టర్ చూపిన చొరవ అభినందనీయమని కొనియాడారు. నిధులు విడుదల, పనుల పురోగతిపై నిత్యం మున్సిపల్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్షిస్తూ తమ ఆశయానికి మద్దతునిచ్చారని పేర్కొన్నారు.

ఆఫ్ షోర్ రిజర్వాయర్ నుంచి జంట పట్టణాలకు తాగునీరు అందించేంతవరకు ఉద్దానం రక్షిత పథకం నుంచి తాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టిన కలెక్టర్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఆమెతో పాటు వజ్జ బాబురావు, విట్టల్ రావు, బడ్డ నాగరాజు, సప్ప నవీన్, మల్లా శ్రీను, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణ, మల్లిపెద్ది నరేంద్ర (చిన్ని), సవర రాంబాబు, కొత్త సత్యం, శసుమాన చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

# దామోదర్ సంజీవయ్య మెమోరియల్ ట్రస్టు సేవలు భేష్



**శ్రీకాకుళం, మే 15(వార్త):** దేశ రాజకీయాల్లో తొలితరం నేతల్లో నీతి నిజాయితీ నిబద్ధత కలిగిన నేతల్లో మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య ఒకరని, ఆ మహనీయుని పేరట శ్రీకాకుళం లో ట్రస్ట్ ఏర్పాటు చేసి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న డాక్టర్ గంజి ఆర్ ఎజ్రా ధన్యులని వక్తలు కొనియాడారు.

గురువారం శ్రీకాకుళం నగరంలో ద్వారకా నగర్ కాలనీ ఉన్న ఖ్యాతి ఫౌండేషన్ ఆవరణలో కీర్తి శేషులు ఎస్ ఆర్ గంజి, ఎస్.సంజీవయ్య నాల్గవ వర్ధంతి వేడుకలు శ్రీ దామోదర సంజీవయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ 102 గవర్నర్ కొంక్యాన మురళీధర్ మాట్లాడుతూ.. దళిత హక్కుల పరిరక్షణ కోసం ఎస్ ఆర్ గంజి కుటుంబం అంకిత భావంతో పనిచేస్తూ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ప్రజల ఆదరాభిమానాలు సంపాదించింది అని అన్నారు. తొలితరం కాంగ్రెస్ నేతలతో సత్సంబంధాలు ఏర్పాటు చేసికొని రాష్ట్రంలో దళిత హక్కుల పరిరక్షణ కు పాటుపడే నేతల్లో ఎస్ ఆర్ గంజి ఒకరని కొనియాడారు.

ఎస్ ఆర్ గంజి రెండవ కుమారుడు గంజి సంజీవయ్య కోవిద్ లో మరణించిన తర్వాత ఏటా ఆయన పేరుతో సంస్మరణ సభ ఏర్పాటు చేసి అనాధులకు.. అన్నార్తులకు బాసటగా నిలిచే అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న డాక్టర్ గంజి ఆర్ ఎజ్రా సేవలు మరువలేనివి అని కొనియాడారు.. కీర్తి శేషులు ఎస్ ఆర్ గంజి, గంజి సంజీవయ్య ల పేరట ఒక అవార్డ్ ఏర్పాటు చేసి ప్రతీ ఏటా వారి సంస్మరణ సభ రోజు ఉత్తమ సామాజిక సేవకులకు అందిస్తే బాగుంటుందని దళిత సంఘాల సమాఖ్య నేత.. నూతులపాటి భరత్ భూషణ్ సూచించారు. సంజీవయ్య ట్రస్టు పేరుతో చేస్తున్న సేవలు భేష్ అంటూ జర్నలిస్టుల ఐక్య వేదిక కన్వీనర్ శాసపు జోగినాయుడు... రాష్ట్ర ఎస్ సి.. ఎస్ టి ఉపాధ్యాయ సంఘాల నేత పోతల దుర్గారావు... జాఫ్ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షుడు జి. షన్ముఖరావ్ల అంపోలు ప్రతాపు లు అన్నారు. అంతకన్నా ముందు ఖ్యాతి ఫౌండేషన్ లో ఉన్న అనాధులకు అన్నదానం.. వస్త్రదానం అతిథుల చేతులమీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థలు ప్రతి నిధులు... దళిత సంఘాల నేతలు పి అప్పన్న,బి వేణుగోపాల్ రావు, కె.అనీ రోజ్ , కె ఎన్ మూర్తి, ఆర్‌పి రావు, గొల్లపల్లి నందేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**పలాస, మే 15(వార్త):** మహిళలు ఆర్థికంగా ఎదగడమే మా కూటమి ప్రభుత్వం లక్ష్యమని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో గల కాశీబుగ్గ ప్రతిభ కాలేజీలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్ వారి నుంచి బీసీ ఫైనాన్స్ కార్పోరేషన్ వారి సహకారంతో ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమం (టైలరింగ్) ఆమె గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందితే సమాజం అభివృద్ధి చెందుతున్నారు. ప్రభుత్వం కల్పించిన ఉచిత కుట్టు శిక్షణ ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ పి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్, కళాశాల కరస్పాండెంట్ వజ్జ బాబూరావు, మున్సిపల్ కమీషనర్ ఎన్ రామారావు, పి సి ఎం ఎ అధ్యక్షులు మల్లా శ్రీనివాస రావు, టిడిపి నాయకులు లోడగల కామేశ్వరరావు, బడ్డ నాగరాజు, సప్ప నవీన్, డిక్కల ఆనందరావు, యవ్వారి మోహనరావు, ఎం నరేంద్ర, దాడియాల నర సింహులు. సవర రాంబాబు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

**శ్రీకాకుళం, మే 15(వార్త):** అంబేద్కర్ ఆశయ సాధనగా ముందుకు వెళ్లాలని దళిత చైతన్య సేవ సంఘం అధ్యక్షుడు కాకర్ల చిన్నప్పుడు పిలుపునిచ్చారు. శ్రీకాకుళంలోని మహాలక్ష్మి నగర్ కాలనీలో బుధవారం సాయంత్రం నిర్వహించిన నూతన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతన కార్యవర్గ ప్రధాన అధ్యక్షుడిగా చిలకలపల్లి మహేష్, ఉపాధ్యక్షులుగా బాందేపురపు అసిరమ్మ, కార్యదర్శిగా లావేటి లక్ష్మణరావు , సహయ కార్యదర్శిగా ముద్దాడ కృష్ణా, ట్రెజరర్ గా ధర్మాన గణేష్, సహయ ట్రెజరర్‌గా సిరిబరికి భానుప్రకాష్, యూత్ ప్రెసిడెంట్ గా ఈసరి మురళిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రత్నాల నరసింహమూర్తి , కుంచాల చిరంజీవి, బొమ్మలాట వెంకయ్య, నిడగంటల సుందరమ్మ, సంఘ పెద్దలు, మహిళలు, యువతీ, యువకులు పాల్గొన్నారు.

## నేడు జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ

**శ్రీకాకుళం, మే 15(వార్త):** ఈ నెల 16న జాతీయ డెంగ్యూ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు జిల్లా మలేరియా అధికారి పి. వి. సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ డెంగ్యు దినోత్సవం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరుపబడునని, దేశంలో 2010 నుండి ప్రతి సంవత్సరం మే 16ను జాతీయ డెంగ్యూ దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సారద్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని డా. కె. అనిత, జిల్లా మలేరియా అధికారి పి.వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుపుకుంటామన్నారు. ఈ ర్యాలీ %఑వీను% కార్యాలయం నుండి ఉదయం 9 గంటలకు ప్రారంభించి సెవెన్ రోడ్ జంక్షన్ వరకు వెళ్లి అక్కడ డెంగ్యూ నివారణ గురించి ప్రతిజ్ఞ చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ పిహెచ్ సి లోని ఎఎన్ఎం, ఆషా, మునిసిపల్ పబ్లిక్ హెల్త్ స్టాఫ్ %఑వీను% సిబ్బంది, మరియ %చీఎదీ఑జూ% సిబ్బంది పాల్గొంటారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సీబీఎస్సీ ఫలితాల్లో జాహ్నవి ప్రతిభ



**శ్రీకాకుళం, మే 15(వార్త):** శ్రీకాకుళం, కేంద్రీయ విద్యాలయంలో పదో తరగతి చదువుతున్న పొలుమూట జాహ్నవి సీబీఎస్సీ ఫలితాల్లో స్కూల్ టాపర్‌గా నిలిచింది. 475/500 మార్కులతో 95శాతంతో ఉత్తీర్ణత సాధించారు. తన తల్లి ఉషారాణికి ఊహించనివిధంగా గుండె ఆపరేషన్ అయినప్పటికీ, కష్టపడి చదివి తన ప్రతిభను చాటి చెప్పింది. ఆమె తండ్రి పున్నయ్య శ్రీకాకుళం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు

## లారీ క్లీనర్ మృతి

**పలాస, మే 15(వార్త):** పలాస మండలం మొగిలిపాడు సమీపంలో ప్రమాదవ శాత్తూ లారీ క్లీనర్ మృతి చెందాడని కాశీబుగ్గ పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం మేరకు జీడిపప్పు లోడింగ్‌కు వచ్చిన లారీకి జీడిపప్పు లోడింగ్ చేస్తున్న సమయంలో మద్యం సేవించి మద్యం మత్తులో లారీ కింద పడుకున్న లారీ క్లీనర్ బాకోడో యాదవ్ (25) మృతి చెందినట్లు తెలిపారు. జీడిపప్పు లారీ లోడింగ్ అయిన తర్వాత క్లీనర్ మద్యం మత్తులో లారీ కింద ఉండడం గమనించని లారీడ్రైవర్ సిరంజిలాల్ క్లీనర్ పై నుంచి వెల్లిన స్థానికులు కేకలు వేస్తూ డ్రైవర్ కు చెప్పగా లారీ దిగి డ్రైవర్ చూసే సరికు లారీ క్లీనర్ మృతి చెందినట్ల గుర్తించారు. మృతుడుది గరియబాద్ జిల్లా రాయపూర్ గుర్తించారు. ఈ మేరకు కాశీబుగ్గ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# పారదర్శకంగా పోస్టుల భర్తీ

**శ్రీకాకుళం, మే 15(వార్త):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఇటీవల చేపట్టిన కాంట్రాక్ట్, ఔటోసోర్సింగ్ పోస్టులు ల్యాబ్ టెక్నీషియన్, ఎల్‌జీఎస్ పోస్టులను రిక్రూట్‌మెంట్‌కు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రతి పోస్టు పారదర్శకంగా, మెరిట్ ఆధారంగా భర్తీ చేస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అనిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

మెరిట్ లో వచ్చిన పేర్లను బట్టి ఎవరైనా దళారులు ఫోన్లు చేసిన అటువంటి వారి వివరాలుతో పాటు ఫోన్ నంబర్లను జిల్లా వైద్య శాఖ అధికారికి తెలియజేయాలని కోరారు.



## అక్రమంగా గంజాయి తరలిస్తున్న నిందితుల అరెస్టు

**-18 కేజీల గంజాయి స్వాధీనం**

**పలాస, మే 15(వార్త):** అక్రమంగా తరలిస్తున్న గంజాయి ముఠాని ,గంజాయి ముఠా ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని కాశిబుగ్గ డిఎస్పి వెంకట అప్పారావు అన్నారు. గురువారం కాశిబుగ్గ పోలీస్ స్టేషన్ లో విలేకరి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాట్లు బడి తమ బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని అన్నారు. గంజాయి తరలిస్తున్న నిందితుల వద్ద నుంచి 18 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్న మన్నారు. ఇప్పటికే చాలామందిని పట్టుకొని కేసులు పెడుతున్నప్పటికీ తగ్గడం లేదు. దీనితో కాశీబుగ్గ పోలీస్ డివిజన్ పరిధిలో డ్రగ్స్ నియంత్రణ కోసం డిఎస్పి వెంకటప్పారావు నేతృత్వంలో నార్కోటిక్ డ్రగ్స్ కోసం పోలీసుల జాగిలాలతో విస్తృత తనిఖీలు నిర్వహించారు. పలాస రైల్వేస్టేషన్ పరిసరాలతో పాటు ఫ్లాట్ఫారాలు, వందేభారత్ రైలులో ప్రయాణికుల బ్యాగ్లను తనిఖీ చేశారు. ఈ మేరకు ఒరిస్సా రాష్ట్రం నుండి మహారాష్ట్ర పూణేకు గంజాయి తరలిస్తున్న ఒడిస్సా రాష్ట్రం గుణుపూర్ చెందిన సుజిత్ సుర్జియా అనే యువకుడు వద్ద ఉన్న 18 కిలోలు గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డీఎస్పీ తో పాటు కాశీబుగ్గ సీఐ పి సూర్యనారాయణ, పోలీసులు ఉన్నారు.

## పారా లీగల్ వాలంటీర్లుగా నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం



**పలాస, మే 15(వార్త):** పారా లీగల్ వాలంటీర్లుగా నియమానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల న్యాయాధికారి సంస్థ చైర్మన్, పలాస జూనియర్ సివిల్ జడ్జి యు మాధురి గ తెలియజేశారు. రాష్ట్ర న్యాయ సేవ అధికారి సంస్థ, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశాల మేరకు వేరా లీగల్ వాలంటీర్లుగా నియమానికి దరఖాస్తుల ఆహ్వానించడమైనది తెలియజేశారు. 10వ తరగతి పాస్ అయ్యుండి 18 సంవత్సరాలు పూర్తయిన వారు ఎటువంటి సివిల్ క్రిమినల్ కేసుల్లో కూడా లేనివారు అర్హులు. ఈ నియామకంలో పదవి విరమణ చేసిన కేంద్ర రాష్ట్ర ప్రైవేటు ఉద్యోగస్తులు అదే విధంగా ట్రాన్స్ జెండర్లు అర్హులని పలాస మండల కోసం మండలాలలో ఆసక్తిగా ఉన్న వ్యక్తులు ఈ నియమాకానికి దరఖాస్తు చేసుకోవచ్చని, ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో ఆధార్ జిరాక్స్ తో పలాస కోర్టు ఆవరణంలో దరఖాస్తు చేసుకోవాలని న్యాయమూర్తి యు మాదిరి తెలియజేశారు.

## తెలుగుదేశం గ్రామ కమిటీలు



**ఇచ్ఛాపురం, మే 15(వార్త):** తెలుగుదేశం గ్రామ కమిటీ లో భాగంగా ధర్మ పురం నకు పైల హేమరాజు ,తెలుకుంచి నకు దక్కాత పురుషోత్తం రెడ్డి,మశాఖ పురం నకు ఆసి మాధవ రెడ్డి లను నియమించారు.

## అలరించిన గాత్రకచేరీ

**ఇచ్ఛాపురం, మే 15(వార్త):** గ్రామదేవత స్వేచ్ఛవాతి అమ్మవారి ఆలయం లో వృషభ సంక్రమణం సందర్భంగా ఎం జె శర్మ సరస్వతి సంగీత విద్యానిలయం విద్యార్థుల గాత్ర కచేరి ఆకట్టుకుంది.తేలుకుంచి గ్రామ విద్యార్థులు తో గురువు ఆశీ క్రిష్ణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కచేరీ ఆకట్టుకుంది.



# ఉపాధి పనుల్లో వసతుల కరువు

**-కనిపించని టెంట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు**

**(సరుబుజ్జిలి)**

సరుబుజ్జిలి మండలంలోని 20 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న కూలీలు మండుటెండలో అల్లాడిపోతున్నారు. చట్టం ప్రకారం వేసవిలో ఉపాధి కూలీలకు పని చేసే చోట కనీస వసతులు కల్పించాలి. ఈ నిబంధన ఎక్కడా అమలు కావడం లేదు. ఎండలో పనులు చేసేవారు కాసేపు సేద తీరడానికి టెండ్లు ఏర్పాటు చేయాలి. కూలీలకు మజ్జిగ, మంచినీరు అందించాలి. కానీ ఇవేవీ లేవు. గత కొద్ది రోజులుగా ఉష్ణోగ్రతలు తీవ్రమవుతున్నాయి. అయినా అధికారులు కూలీలకు సౌకర్యాలు కల్పించాలని అనుకోవడం లేదు. మండలంలో ప్రస్తుతం 615 గ్రూపులు ఉన్నాయి. 2400 మందికి పైగా ఉపాధి కూలీలు ప్రతి రోజూ పని చేస్తున్నారు. 2016లో ఉపాధి కూలీలకు నీడ కోసం పట్టలు పంపిణీ చేశారు. కానీ వాటిని ఎక్కడా ఉపయోగించడం లేదు. కొత్తగా ఏర్పడ్డ గ్రూపుల్లో పని చేస్తున్నవారికి కూడా పట్టలు ఇవ్వలేదు.



### మెడికల్ కిట్లు లేవు

ఉపాధి కూలీలకు అనారోగ్య సమస్యలు తలెత్తినా, వడదెబ్బ తగిలినా ఉపయోగించడానికి అధికారులు మెడికల్ కిట్లు ఇవ్వాలి. ఎండ తీవ్రత పెరుగుతున్నందు వల్ల అనేక మంది అస్వస్థతకు గురై సొమ్మ సిల్లిపడిపోతున్నారు. కానీ పని ప్రాంతాల్లో ప్రథమ చికిత్స కిట్లు కూడా లేవు. కూలీలకు మజ్జిగ, మంచి నీరు ఏర్పాటు చేయకపోవడంతో కూలీలు ఇంటి నుంచే బాటిళ్లతో నీరు తీసుకెళ్తున్నారు. ఆ నీరు అయిపోతే దాహంతో ఇబ్బందిపడాల్సి వస్తోంది.

ఈ విషయం గురించి ఏపీవో వివరణ కోరగా మంచి నీరు తీసుకెళ్లినందుకు రూ.6 చొప్పున చెల్లిస్తున్నట్లు తెలిపారు. నీడనిచ్చేందుకు టార్పాలిన్ పట్టలు, మెడికల్ కిట్లు మంజూరు కాలేదన్నారు. కూలీలు సగటు వేతనం రూ.48 పని చేస్తేనే మజ్జిగ డబ్బులు వస్తాయని, లేకుంటే రావని అన్నారు.




# విస్తృతంగా వాహన తనిఖీలు

**శ్రీకాకుళం, మే 15(వార్త):** విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం శ్రీకాకుళం పట్టణ కేంద్రంగా, జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా జిల్లా పోలీసులు వాహనాలు తనిఖీ చేపట్టి ట్రాఫిక్ నియమాలు,రోడ్డు భద్రత నియమాలు పై అవగాహన కల్పిస్తున్నారు. ఈ క్రమంలో గంజాయి, మధ్యమ అక్రమ రవణాని అరికట్టే దిశగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేస్తున్నారు.ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు .కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు.సెల్ ఫోన్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్,పరిమితికి మించి అతివేగం వాహనాలు నడపరాదని సూచించారు. రోడ్డు భద్రత నియమాల ఉల్లంఘనలు, సరైన వాహన రికార్డులు లేని వారికి పోలీసులు జరిమానాలు విధిస్తున్నారు. రోడ్డు ప్రమాద నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.




# ఏపీ ఆర్డీసీ ఎంట్రన్స్‌లో కొత్తూరు విద్యార్థుల ప్రతిభ

**కొత్తూరు, మే 15 (వార్త):** కొత్తూరు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు బుధవారం విడుదలైన ఏపీఆర్డీసీ ఎంట్రన్స్ టెస్ట్ లో కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్స రం సి.ఈ.సి విద్యార్థులు ఉమ్మడి శెట్టి చంటికి 48 వ ర్యాంకు, శ్రీనివాస్ జెన్న కు 52వ ర్యాంకు, సెకండ్ ఓ.ఏ.ఎస్ కు చెందిన కోడూరు శ్రీహరికి 90వ ర్యాంకు సాధించారు. ఈ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ గణపతి ధనుం జయరావు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు







Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546